# అక్షరాభ్యాసం - CD2 - అక్షర రత్నాలు

Contributor RAJESWARI.M

మాహేశ్వర సూత్రాలను అర్థం చేసుకోవడమే అక్షరాభ్యాసం.

అభ్యాసం అంటే సాధన, అక్షరం అంటే శబ్దమే కాకుండా శబ్దబ్రహ్మంగా దర్శించాలి.

అక్షరాలన్నీ మంత్రాలే. ఇది అక్షరబ్రహ్మ విద్య.

అక్షరవిద్యే శ్రీవిద్య. అక్షరాలు దేవతలు, పంచభూత స్వరూపాలు. అన్నీ కలిపి పరమాత్మ స్వరూపంగా దర్శించాలి. నందీశ్వరుడు అమ్మవారి "నామపారాయణ విద్యను" అందించారు.

అక్షరాలు ఇలా వ్రాయాలి అని ఎవరు నిర్దేశించారు?

దేవనాగరి లిపి అంటే సంస్కృత లిపి . ఓంకార జన్యంగా కనబడుతుంది.

కొంతమంది పరిశోధకులు టోనోస్కోపీ (Tonoscopy) ద్వారా , ఇసుకమీద ఆ శక్తిని focus చేస్తే, అక్షరం రూపు దిద్దుకున్నది.ఒక ఆకృతి తీసుకుంది. అది తెలుగులోని "ఆ" అక్షరం, దేవనాగరి లిపిలో " आ ". దేవనాగరి లిపిలో వున్న అక్షరాలు సామాన్యం అయినవి కావు. అందుకనే అది "దైవ భాష"

ఉపమన్యు మహర్షి నటరాజు నాట్యం గురించి ఇలా అన్నారు : -

విశ్వరూప విలాస వైచిత్ర చిత్ర చమత్కార నైపుణ్యం "నటరాజు నాట్యం".

నటరాజు రాజులకు రాజు  అన్నారు.

ఆత్మతత్త్వం మాటలకు అందదు. కానీ పరమేశ్వరుడు 14 సూత్రాలతో ఆత్మతత్త్వం భోదించారు. అక్షరాభ్యాసం లో ఆత్మ తత్త్వాన్ని భోదించారు.

Copyright@gurujnanam.org

అక్షరాలు దిద్దడంలోనే లోపల బ్రహ్మజ్ఞానం దాచిపెట్టిన భారతీయ ఋషి సంప్రదాయానికి నమస్కారం. ఉగ్గుపాలతో ఆత్మవిద్యను అందించిన ఋషులకు శిరస్సు వంచి నమస్కారం. అక్షరాభ్యాసంలో పూజ చేసి అక్షరాలు దిద్దించడంలో ఎంత సంస్కృతి, సంప్రదాయం ఉందో తెలుసుకొంటే బావుంటుంది.

నందీశ్వరుని మొదట శ్లోకంకి , ఉపమన్యు మహాఋషి భాష్యం :

మొదటి సూత్రం :

అ , ఇ, ఉ , ణ్ :

అ కారము నిర్గుణ బ్రహ్మం .

ఇ కారము మాయ అనే పరమేశ్వర శక్తి .

ఉ కారం వ్యాపకత్వం తెలియచేస్తుంది.

మొదటి సూత్రం సారాంశం:

"పరమాత్మ - శక్తి - ప్రపంచం" .

"వ్యాపించిన జగత్తు ఈశ్వర శక్తి";

అకారము , ఇకారముతో వ్యక్తమైన విశ్వం అయ్యింది . వ్యాపకత్వం విష్ణువు.

"ఈం" శక్తి ప్రణవం. అక్షరాభ్యాసం అంతా శ్రీవిద్య.

గణపతి అక్షరస్వరూపుడు. షణ్మతాలు అక్షరాలతోనే ఉపాసన చేస్తాయి.

అక్షరాలు దీపాలు, జ్యోతులు.

అక్షరాలన్నీ అహం లోనే ఇమిడిపోయాయి. అంటే అహం లోనే ఉన్నాయి.

అంటే "నేను" లోనే ఉన్నాయి. రమణ మహర్షి చెప్పింది ఇదే.

"అహం బ్రహ్మోస్మి" అనే బ్రహ్మవిద్య ఇదే.

❖ “పరా ప్రత్యక్చితీరూపా పశ్యంతీ  పరదేవతా,

మధ్యమా వైఖరీరూపా భక్తమానస హంసికా” .

పరమాత్మకు ముందుగా జ్ఞానం ఉంది .

సృష్టి చెయ్యడానికి  అది  “ పరావాక్కు “ గా ఉంది.

ప్రపంచం చెయ్యాలి అన్న సంకల్పమే “పశ్యంతి” .

కావలసింది సమకూర్చుకోవడం “మధ్యమం” .

ప్రపంచంగా బయటపడింది వైఖరి .

❖ “అ”  కారం యొక్క సన్నిధి చేత “ఇ” కారం వ్యక్తం అవుతుంది.

“ఇ” కారం, “అ”  కారాన్ని ఆశ్రయించుకొని ఉన్నది  కనుక “శ్రీ” , ఆవిడే శ్రీమాత .

“ఇ” కారమే ఇఛ్ఛా శక్తి , సంకల్పం, కామం ;

“అ”  కారం కేవలం జ్ఞాన మాతృకము.

❖2 వ సూత్రం : ఋ ఌ క్ :  ఋతమైన పరమాత్మని తెలియ చేస్తుంది. ఇవి క్లిభాక్షరాలు. వీటికి ఉత్పత్తి సమర్థత లేదు. కాలపరిమితి కలవు.

❖ అ - హ వరకు ఉన్న అక్షరాలన్నీ పరమేశ్వరుని “అహం” తెలియచేస్తున్నాయి. పరమేశ్వరుని  “సర్వతంత్ర స్వతంత్రుడు” గా చెప్తున్నాయి. అహంలోనే పొగరు వుంది. నీ అహంకారాన్ని వదులుకొని అసలైన అహంని ధ్యానించు.

❖ అసలైన అహంకారం అగ్నిలా జ్వలిస్తూ  “అరుణాచలం” అయివుంటే, నీ అహం అందులో కలిపివేయి .

❖ అహో పురుషికా : నేను, నా ఇష్టం అన్న పరమేశ్వరుని శక్తిభావం లలితాంబిక.

❖ 3 వసూత్రం;   ఏ ఓ ఙ్, కలుపుకున్న అక్షరాలు.

అ + ఇ = ఏ మరియు  అ + ఉ = ఓ,  కలిపి విశ్వంగా కనబడుతుంది.

"ఇ" అయిన ఇఛ్చాశక్తి, "ఉ" అయిన వ్యాపకం కూడా, "అ" అయిన పరమాత్మను వదిలిలేవు.

- 4 వసూత్రం;  ఐ ఔ చ్ ;

అ+ ఈ = ఐ , దీర్ఘం విస్తారానికి ప్రతీక. పరమేశ్వరుని సంపూర్ణ జ్ఞానం "ప్రజ్ఞానం బ్రహ్మ" ను తెలియచేస్తుంది.

అ+ ఊ = ఔ, ఓ , ఓంకారం తెలియచేస్తుంది.

పరమాత్మ ప్రణవాత్మకంగా జగత్తులో వ్యాపించాడు.

అంటే జ్ఞానశక్తి గల పరమాత్మ ప్రణవాత్మకంగా జగత్తులో వ్యాపించాడు.

- సప్తమాతృకలు : ప్రాణాక్షరాలు

అవి ; అ,ఇ ,ఉ ,ఋ ,ఌ ,అం , అః.

కనిపించే ప్రపంచం హల్లులు , వాటికి ముందు ఉండేవి అచ్చులు.